# జాగ్రఫీ

## సౌరకుటుంబంలో భూమి

మన సౌరకుటుంబంలో బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు/అంగారకుడు, గురుడు/బృహస్పతి, శని, యురేనస్/ఇంద్రుడు, నెప్ట్యూన్/వరుణుడు అనే ఎనిమిది గ్రహాలు తమ చుట్టూ తాము తిరుగుతూ, సూర్యుడి చుట్టూ వివిధ కక్ష్యల్లో పరిభ్రమిస్తున్నాయి.

**గమనిక:** 2006కు ముందు సౌరకుటుంబంలో ప్లూటోతో కలిపి గ్రహాల సంఖ్యను తొమ్మిదిగా పరిగణించేవారు. కానీ సొంత కక్ష్య లేకపోవడం, గురుత్వాకర్షణ శక్తి తక్కువగా ఉండటం లాంటి కారణాల వల్ల ప్లూటోను గ్రహాల జాబితా నుంచి తొలగించారు.

**గ్రహాల అమరికను తెలియజేసే సిద్ధాంతాలు**

1. BODE's law
2. అలల పరికల్పన సిద్ధాంతం.

★ భౌతిక ధర్మాల ఆధారంగా గ్రహాలను

1. అంతర్ గ్రహాలు/టెరిస్ట్రియల్ గ్రహాలు
2. బాహ్య/జోవియస్ గ్రహాలుగా విభజించవచ్చు.

**అంతర్ గ్రహాలు:** అధిక సాంద్రత, అధిక ఉష్ణోగ్రత కలిగి ఉండి శిలా నిర్మితాలైన గ్రహాలను అంతర్ గ్రహాలు అంటారు.

**ఉదా:** బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు.

**బాహ్య గ్రహాలు:** తక్కువ సాంద్రత, తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి హైడ్రోజన్, మీథేన్ లాంటి అనేక వాయువులు ద్రవీభవించగా ఏర్పడిన గ్రహాలను బాహ్యగ్రహాలు అంటారు.

**ఉదా:** బృహస్పతి, శని, ఇంద్రుడు, వరుణుడు.

★ గ్రహాలన్నింటిలోనూ జీవులు నివసించడానికి అనుకూలమైన ప్రత్యేక వాతావరణం కలిగిన ఏకైక గ్రహం భూమి.

★ భూమిని ఆంగ్లంలో Earth అంటారు.

★ ఈ Earth అనే పదం Eorthe అనే లాటిన్ పదం నుంచి వచ్చింది. లాటిన్ భాషలో Earth అంటే మట్టి/నేల అని అర్థం.

★ Geography అనే పదం Geo, Graphia అనే 2 గ్రీకు పదాల నుంచి ఆవిర్భవించింది. గ్రీకు భాషలో Geo అంటే భూమి, Graphia అంటే రేఖల సహాయంతో వర్ణన అని అర్థం.

★ భూమి చుట్టుకొలతను మొదటగా అంచనా వేసిన వ్యక్తి - ఎరిటోస్థనీస్.

★ ఇతడు Geography అనే పదాన్ని మొదటగా ఉపయోగించాడు కాబట్టి ఇతడిని Father of Geopgraphy అంటారు.

★ భూమి గుండ్రంగా ఉందని ఊహించింది- పైథాగరస్.

★ భూమి గుండ్రంగా ఉందని గ్రహణాల సహాయంతో నిరూపించింది - అరిస్టాటిల్

★ కానీ ఆధునిక పరిశోధనల ప్రకారం భూమి సంపూర్ణ గోళాకారంగా లేదు. భూమధ్యరేఖ వద్ద ఉబ్బెత్తుగా, ధ్రువాల వద్ద కొంచెం లోపలికి నొక్కినట్లుగా ఉందని కనుక్కున్నారు. ఈ ఆకారాన్ని zeoid అని పిలుస్తారు.

★ భూమి ఆవిర్భావం గురించి వివరించే సిద్ధాంతాలను ప్రధానంగా ఆకస్మిక సిద్ధాంతాలు, పరిణామక్రమ సిద్ధాంతాలు అని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

★ భూ ఆవిర్భావ సిద్ధాంతాల్లో ఎక్కువ మంది అంగీకరించే సిద్ధాంతం - ఛాంబర్లీన్, మౌల్టన్ ప్రతిపాదించిన 'గ్రహకాల పరికల్పన సిద్ధాంతం'.

★ భూమి వయసు దాదాపు 4.6 బిలియన్ల సంవత్సరాలు.

★ సూర్యుడి నుంచి దూరాన్ని బట్టి భూమి మూడోది. గ్రహాల పరిమాణాల పరంగా అయిదో పెద్దది.

★ గ్రహాల్లో అత్యధిక సాంద్రత ఉన్న గ్రహం భూమి.

★ సూర్యుడికి, భూమికి మధ్య దూరం సుమారు 15 కోట్ల కిలోమీటర్లు.

★ సూర్యుడికి, భూమికి మధ్య సగటు దూరం 149.5 మి.కి.మీ.

★ భూమి సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో పరిభ్రమించడం వల్ల కొన్నిసార్లు సూర్యుడికి దగ్గరగానూ, మరికొన్నిసార్లు సూర్యుడికి దూరంగానూ జరుగుతూ ఉంటుంది.

★ భూమికి, సూర్యుడికి మధ్య కనిష్ఠ దూరం 147 మి.కి.మీ. దీన్నే పరిహేళి/రవినీచ అంటారు. ఇది జనవరి 3న సంభవిస్తుంది. కాబట్టి భూగోళ సగటు ఉష్ణోగ్రతలు ఈ నెలలో అధికంగా ఉంటాయి.

★ భూమికి, సూర్యుడికి మధ్య గరిష్ఠ దూరం 152 మి.కి.మీ. దీన్నే అపహేళి/రవి ఉచ్ఛ అంటారు. ఇది జులై 4న సంభవిస్తుంది. కాబట్టి భూగోళ సగటు ఉష్ణోగ్రతలు ఈ నెలలో తక్కువగా ఉంటాయి.

★ భూమి సూర్యుడి చుట్టూ తిరిగే నిర్ణీత మార్గాన్ని కక్ష్య అంటారు. ఈ కక్ష్య పొడవు 940 మి.కి.మీ.

★ ఈ కక్ష్యపై భూమి సూర్యుడి చుట్టూ ఒకసారి పరిభ్రమణం పూర్తిచేయడానికి సుమారు 365 రోజుల 6 గంటల సమయం పడుతుంది.

★ భూమి సూర్యుడి చుట్టూ పరిభ్రమణం చేసేటప్పుడు భూ అక్ష్యం 23 1/2° కోణంతో కుడివైపుకి వాలి ఉంటుంది.

★ భూమి తనచుట్టూ తాను గంటకు 1674 కి.మీ. వేగంతో భ్రమణం చేస్తుంది.

★ భూమధ్య రేఖ వద్ద భూమి చుట్టుకొలత 40,075 కి.మీ. (24,901 మైళ్లు)

★ ధ్రువాల వద్ద భూమి చుట్టుకొలత 40,008 కి.మీ.(24,859 మైళ్లు)

★ భూమధ్య రేఖ వద్ద భూమి వ్యాసం: 12,756 కి.మీ.

★ ధ్రువాల వద్ద భూమి వ్యాసం: 12,714 కి.మీ.

★ భూమి ఉపరితలం 71% నీటితో, 29% భూభాగంతో ఉంది. ఈ భూభాగం ప్రధాన ముక్కలుగా విడిపోయింది. వీటిని 7 ఖండాలుగా పిలుస్తున్నారు.

★ మహా సముద్రాల్లోనే మొదటిసారిగా జీవం ఆవిర్భవించింది.

★ భూమి ద్రవ్యరాశి సుమారుగా $5.97 \times 10^{24}$ కిలోలు. ఇది ప్రధానంగా ఐరన్, ఆక్సిజన్, సిలికా, మెగ్నీషియం, సల్ఫర్, నికెల్, కాల్షియం, అల్యూమినియం లాంటి మూలకాలతో రూపొందింది.

★ భూమిపై అత్యంత ఎత్తైన ప్రదేశం ఎవరెస్ట్ శిఖరం (8848 మీ.)

★ భూమి ఉపరితలంపై సముద్రమట్టం కంటే అత్యంత లోతైన ప్రాంతం: డెడ్‌సీ ప్రాంతం (-418 మీ.)

★ భూమి తన చుట్టూ తాను తిరగడానికి/భూ భ్రమణానికి పట్టే సమయం: 23 గంటల, 56 నిమిషాల, 4.098 సెకన్లు.

## మాదిరి ప్రశ్నలు

**1.** Father of Geography అని ఎవరిని పిలుస్తారు?

ఎ) అరిస్టాటిల్  బి) హెకేటియస్  సి) ఎరిటోస్థనీస్  డి) రస్సెల్

**2.** గ్రహణాల సహాయంతో భూమి గుండ్రంగా ఉందని నిరూపించింది?

ఎ) కోపర్నికస్  బి) అరిస్టాటిల్  సి) టాలమీ  డి) జార్జ్ లెమైటర్

**3.** గ్రహాల్లో అత్యధిక సాంద్రత ఉన్న గ్రహం?

ఎ) శని  బి) గురుడు  సి) భూమి  డి) బుధుడు

**4.** భూమి వయసు దాదాపు ..... సంవత్సరాలు

ఎ) 5.5 బిలియన్ సంవత్సరాలు బి) 6.5 బిలియన్ సంవత్సరాలు

సి) 4.6 బిలియన్ సంవత్సరాలు డి) 3.6 బిలియన్ సంవత్సరాలు

**5.** భూమికి, సూర్యుడికి మధ్య సగటు దూరం?

ఎ) 149.5 మి.కి.మీ. బి) 152 మి.కి.మీ.

సి) 147 మి.కి.మీ. డి) 150.5 మి.కి.మీ.

**6.** రవి ఉచ్ఛ ఎప్పుడు సంభవిస్తుంది?

ఎ) జనవరి 3 బి) జులై 31 సి) జనవరి 31 డి) జులై 4

**7.** భూకక్ష్య పొడవు ఎంత?

ఎ) 940 మి.కి.మీ బి) 970 మి.కి.మీ.

సి) 1040 మి.కి.మీ. డి) 1070 మి.కి.మీ.

**జవాబులు: 1-సి, 2-బి, 3-సి, 4-సి, 5-ఎ, 6-డి, 7-ఎ.**

**రచయిత: మాన్యం మురళి**

www.eenadupratibha.net

www.eenadupratibha.net